ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -25?6 పేజీలు - 08 వెల - 04/-

ఆదివారం 20 జులై 2025

# మిథున్ రెడ్డి అరెస్ట్...

## ఏపీ లిక్కర్ స్కాం కేసులో సంచలన పరిణామం

- సిట్ ఎదుట విచారణకు హాజరైన మిథున్ రెడ్డి
- దాదాపు 7 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు
- అనంతరం అరెస్ట్ చేసిన వైనం
- మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసినట్టు కుటుంబ సభ్యులకు సమాచారం



**అమరావతి,జులై 19 ఆంధ్ర ప్రగతి**

ఏపీ లిక్కర్ స్కాం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు నేడు (జులై 19) అరెస్ట్ చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక, లిక్కర్ స్కాంపై దర్యాప్తు ఆరంభం కాగా, ఇవాళ మిథున్ రెడ్డి అరెస్ట్ తో ఈ కేసు కీలక మలుపు తిరిగినట్టయింది. ఈ స్కాం వెనుక పెద్ద తలకాయలు ఉన్నాయన్న దానికి మిథున్ రెడ్డి అరెస్ట్ నిదర్శనమని తెలుస్తోంది. ఎంపీ మిథున్ రెడ్డి ఏపీ లిక్కర్ స్కాంలో ఏ4గా ఉన్నారు.

మిగతా 2లో

# నేరచరితులను చెత్తలాగా ఊడ్చేయాలి



- స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే.. స్వచ్ఛాంధ్రప్రదేశ్ కావాలి
- ఆగస్టు కల్లా సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం
- ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి
- గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీతో విద్యుత్ ఉత్పత్తి క్వాంటమ్ వ్యాలీ కేంద్రంగా అమరావతి

**తిరుపతి,జులై 19 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే ముందుగా స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన తిరుపతిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

మిగతా 2లో

## టీటీడీలో నలుగురు అన్యమత ఉద్యోగుల సస్పెన్షన్



**తిరుమలఆంధ్ర ప్రగతి**టీటీడీలో పనిచేస్తున్న మరో నలుగురు అన్యమత ఉద్యోగులను సస్పెండ్ చేశారు. క్వాలిటీ కంట్రోల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.ఎలిజర్, బర్డ్ ఆస్పత్రి స్టాఫ్ నర్సు ఎస్.రోసీ, గ్రేడ్-1 ఫార్మసిస్ట్ ప్రేమావతి, ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీలో పనిచేస్తున్న జి.అసుంతను సస్పెండ్ చేస్తున్నట్టు టీటీడీ శనివారం ప్రకటించింది. టీటీడీలో పనిచేస్తూ వీరు క్రైస్తవమతాన్ని అనుసరిస్తున్నారనే ఆధారాలను విజిలెన్స్ విభాగం సేకరించింది. వీటిని పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ఎమ్మెల్యే భాను ప్రకాశ్ వ్యాఖ్యలు దారుణం

మహిళా నేత రోజాపై ఇంత దారుణ వ్యాఖ్యలా -ఎక్స్ వేదికగా మాజీ సీఎం జగన్ చర్యలకు డిమాండ్



2లో

# ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

- ఐసిఎఐ అత్యంత గౌరవనీయమైన సంస్థ
- ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్
- రానున్న మూడేళ్లలో ఎపిలో మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యం
- అభివృద్ధిలో పోటీపడడమే మా కర్తవ్యం
- రాజకీయ ఘర్షణలు మా అభిమతం కాదు
- ఐసిఎఐ గుంటూరు చాప్టర్ సమావేశంలో మంత్రి లోకేశ

**గుంటూరు,జులై 19 (ఆంధ్ర ప్రగతి**ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిదని.. ఐసిఎఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ యవ్వనంగానే ఉందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ అన్నారు.




మిగతా 2లో

## హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ - సిఎం రేవంత్ హాజరు




**హైదరాబాద్జులై 19 ఆంధ్ర ప్రగతి** తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ

మిగతా 2లో




మిగతా 2లో

# కులగణన డేటాతో సంక్షేమం

- ఈ డేటా సామాజికంగా తెలంగాణ ఆరోగ్య పరిస్థితిని తెలియజెప్పే మెగా హెల్త్ రిపోర్టు
- కులగణన అధ్యయన నివేదికపై సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన నిపుణుల కమిటీ
- క్యాబినెట్‌లో చర్చించి ఈ నెలాఖరులో విడుదల.. ఆయా రంగాల్లో ప్రాతినిధ్యంపై మంత్రులకు ప్రజెంటేషన్
- నివేదికలో 242 కులాల వెనుకబాటుతనంపై ర్యాంకింగ్!

**హైదరాబాద్,జులై 19 ఆంధ్ర ప్రగతి**కులగణన వివరాలను అధ్యయనం చేసి స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది కేవలం గణాంక సమాచారం కాదని, సామాజికంగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య పరిస్థితిని తెలియజెప్పే మెగా హెల్త్ చెకప్ నివేదిక అని వ్యాఖ్యానించారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. రాష్ట్రంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి
ఈ నివేదిక ఉపయోగపడుతుందన్నారు.

## 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతూ ముందుకు వెళుతున్నామన్న అమిత్ షా
- మోదీ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థ నాలుగో స్థానానికి వచ్చిందన్న అమిత్ షా
- 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతామన్న అమిత్ షా



2లో

# నేరచరితులను చెత్తలాగా ఊడ్చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తామని అన్నారు. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పాటు- చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. వాతావరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసుకొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సర్వీసులు అందిస్తామని వివరించారు. నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయ లేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా అని చంద్రబాబు ప్రశ్నించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు- చేసిన స్టాల్స్ పరిశీలించారు. ప్లాస్టిక్ ఎక్కువగా వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకరమని చంద్రబాబు చెప్పారు. 120 మైక్రాన్ ఉన్న కవర్లను పూర్తిగా నిలిపేద్దామన్నారు. క్లాత్ బ్యాగ్ వెండింగ్ యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పిన సీఎం.. ప్రపంచంలో ఏ వస్తువు నిరుపయోగం కాదని.. నిరుపయోగంగా ఉన్న వస్తువు నుంచి



సంపద సృష్టించవచ్చని తెలిపారు. ప్రగతి పథంలో ముందుకెళ్తున్న మన రాష్ట్రానికి ఇప్పుడు నేర, హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అవసరమా? అని సీఎం ప్రశ్నించారు. ఏపీలో పేరుకుపోయిన చెత్తను అక్టోబర్‌లోగా శుభ్రం చేస్తామన్న చంద్రబాబు.. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ బాగుండా లంటే అందరూ స్వచ్ఛత పాటించాలని, ఆగస్టు నెలలోగా సచివాలయంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధమని చంద్రబాబు తెలిపారు. డిసెంబర్‌లోగా ప్రభుత్వ ఆఫీసుల్లోనూ ప్లాస్టిక్ నిషేధం జరుగుతుందని చెప్పారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మించి.. ఆఐని అభివృద్ధి చేస్తామని, క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు ఐటీ-కి ప్రాధాన్యం.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఉందని చంద్రబాబు అన్నారు. జీవితంలో ఎప్పుడూ హత్యా రాజకీయాలు లేవు. నక్సలిజం, ఫ్యాక్షన్, మతకలహాలపై పోరాడాను. నక్సలైట్లు- నన్ను చంపాలని చూస్తే వేంకటేశ్వరస్వామి కాపాడారు. గత ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. హత్యా రాజకీయాలు చేయాలని చూస్తే ఎవరినీ వదిలిపెట్టను. నేరస్థుల గుండెల్లో నిద్రపోతా. వైసీపీ నేతలు వివేకా హత్యను గుండెపోటుగా చిత్రీకరించారు. నారాసుర రక్తచరిత్ర అని నాపై వివేకా హత్య నింద వేశారు. మామిడి రైతులకు టన్నుకు రూ.12వేలు ఇచ్చి ఆదుకుంటే, రోడ్డుపై మామిడి కాయలు పారబోసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల రాజకీయం చేశారని దుయ్యబట్టారు.

# కులగణన డేటాతో సంక్షేమం

(మొదటి పేజీ తరువాయి)

ఆయా వర్గాల స్థితిగతుల విషయంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలకు కారణాలను కూడా అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా ఆయన నిపుణుల కమిటీని కోరారు. ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కులగణన గణాంకాలను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ శనివారం 300 పేజీల నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శనరెడ్డి, సభ్యులు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో భేటీ అయ్యారు. తెలంగాణ కులగణన సర్వే చరిత్రాత్మకమని, ఇది దేశానికి మార్గదర్శి అవుతుందని కమిటీ కమిటీ అభిప్రాయపడింది. సర్వే శాస్త్రీయంగా, విశ్వసనీయంగా ఉందని పేర్కొంది. తమ అధ్యయన నివేదికలోని అంశాలను కమిటీ సీఎంకు వివరించింది. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ఆయా వర్గాల ప్రాతినిధ్యాలు ఏ విధంగా ఉన్నాయన్న అంశంపై ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. కమిటీ నివేదికను ఈ నెల 25 లేదా 26 తేదీల్లో జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించిన తర్వాత ప్రజల కోసం విడుదల చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో కులగణన నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏడాది వ్యవధిలో కార్యక్రమాన్ని పూర్తి చేసింది. వివరాలను అసెంబ్లీలో ఆమోదించిన తరువాత అందులోని గణాంకాల అధ్యయనం కోసం మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర్య నిపుణుల కమిటీని వేసింది. పలు దఫాలుగా సమావేశమైన కమిటీ సమాచార సేకరణ పద్ధతి సరిగానే ఉందని అభిప్రాయపడింది. ఈ గణాంకాలు ప్రభుత్వ విధానాల రూపకల్పనకు, ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగు పరుచుకొనేందుకు, బలహీన వర్గాల వర్గాల అభ్యున్నతికి మరింత మెరుగైన చర్యలు తీసుకొనేందుకు ఉపయోగించుకో వచ్చని సూచించింది. వెనుకబాటుతనంలో కులాలకు ర్యాంకింగ్ ఇచ్చినట్లు జూలై 2 నాటి సమావేశంలో కమిటీ తెలిపింది.

మొత్తం 242 కులాల వెనుకబాటుతనానికి సంబంధించి సమగ్ర వెనుకబాటుతనం సూచికను రూపొందించామని చెప్పింది. శనివారం కమిటీ నివేదికను అందజేసిన సమయంలో సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ, ఎస్టీ శాఖల ముఖ్య కార్యదర్శులు శ్రీధర్, ఎ.శరత్ ఉన్నారు. నిపుణుల కమిటీలో కంచె ఐలయ్య, శాంతా సినా?, హిమాన్షు, సుఖ్‌దేవ్ థొరాట్, నిఖిల్ డే, భాంగ్య భూక్య, పురుషోత్తంరెడ్డి, జీన్ డ్రెజ్, థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, ఐఏయస్ అనుదీప్ దురిశెట్టి ఉన్నారు.

# ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సంస్థ భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్‌గా ఉందన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసిఎఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన స్ఫూర్తి పేరుతో నిర్వహించిన మెగా సిఎ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇదని.. ఐసిఎఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారన్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసిఎఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుందని.. భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐసిఎఐ ఉంటుందని లోకేష్ అన్నారు. తాను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా సిఎ ప్రాధాన్యత
తెలుసన్నారు. సౌత్ ఆసియా లోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ-హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబునాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఎపి రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పుకోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి కోసం పోటీపడ తామే తప్ప.... రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళ్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ-, కడపలో స్టీల్ ఎ÷-లాంట్, విశాఖలో ఏ ఎన్ ఎస్ ఆర్, సత్వ జిసిసితో పాటు- ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు- రాబోతున్నాయి. నేను విజనరీ లీడర్ చంద్రబాబు గారినుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా




పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటి, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1 గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి, తెలుగుదేశం పార్టీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభి వృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు గారు ప్రారంభించిన హెరిటేజ్ ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రహ్మణి సమర్థవంతంగా నిర్మిస్తున్నారు. నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టిక్యూ కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాము. సిఎ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. నిద్రపోతున్న వారిని మేల్కొల్పండి, దేశాన్ని మేల్కొల్పండి అన్నది ఐసిఎఐ నినాదం. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ. సిఎలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. భవిష్యత్తు మీది, లక్ష్యం మాది, ప్రభుత్వం మీతో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సిఎలు భాగస్వాములు కావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య అన్నారు. మా కుటుంబ వ్యాపారాల్లో సిఎల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సిఎ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించ బడిన ప్రతి ఉద్యోగం కథలో సీఏ పాత్ర ఉంటుంది. మా ప్రభుత్వం సీఏల ఇన్‌పుట్‌లకు విలువ ఇస్తుంది, పాలనా నిర్ణయాలలో మేము సీఏలను సంప్రదిస్తాము. మీరు బ్యాలెన్స్ షీట్‌లను మాత్రమే ధృవీకరించరు, రాష్ట్ర ఆర్థిక వెన్నెముకను తయారు చేస్తారు. న్యూ ఏజ్ సీఏ అనేది కాలిక్యులేటర్ కంటే ఎక్కువ. నేటి సీఏలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచవ్యాప్తంగా అవగాహన, ఎఐ ఆధారిత కమ్యూనికేషన్, నైతికత కలిగి ఉండాలని సూచించారు.

# మిథున్ రెడ్డి అరెస్ట్...

(మొదటి పేజీ తరువాయి)

వివాదాస్పద మద్యం పాలసీ రూపకల్పనలో మిథున్ రెడ్డి కీలకపాత్ర పోషించినట్టు సిట్ గుర్తించింది. మిథున్ రెడ్డి ఇవాళ సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. దాదాపు ఆయనను 7 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు... మరింత సమాచారం సేకరించడం కోసం అరెస్ట్ చేశారు. మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసినట్టు సిట్ వర్గాలు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించాయి. అంతకుముందు మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులోనూ, సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బలు తగిలాయి. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు తిరస్కరించగా, సుప్రీంకోర్టు కూడా తోసిపుచ్చింది. దాంతో ఆయన అరెస్ట్ కు మార్గం సుగమమైంది.

కాగా, లిక్కర్ స్కాంలో ఏ1గా రాజ్ కసిరెడ్డి, ఏ2గా వాసుదేవరెడ్డి, ఏ3గా సత్యప్రసాద్ ఉన్నారు. రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి ఈ కేసులో ఏ5 అని తెలిసిందే. విజయసాయి ఈ కుంభకోణంలో తనను తాను విజిల్ బ్లోయర్ ను అని చెప్పుకుంటున్నప్పటికీ, ఈ కేసులో ఆయన పాత్రపై ఎఫ్ఐఆర్ లో స్పష్టంగా పొందుపరిచినట్టు తెలుస్తోంది. ౧

# ఎమ్మెల్యే భాను ప్రకాశ్ వ్యాఖ్యలు దారుణం

**అమరావతి,జులై 19ఆంధ్ర ప్రగతి**మాజీ మంత్రి రోజాపై టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్ వ్యాఖ్యలపై వైకాపా అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు.. రోజాకు సంఘీభావం తెలుపుతూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఎమ్మెల్యే భానుప్రకాష్ ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.. మాజీ మంత్రి ఆర్కె రోజా సెల్వమణిపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమని.. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక, నా సోదరి రెండుసార్లు ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ పని చేసిన ఆర్కె రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. తమను విమర్శించే మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీలో ఒక తంతుగా మారిన అత్యంత హేయమైన సంస్కృతికి ఇది ఒక నిదర్శనం. వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు. గత ఏడాది కాలంగా అనేక మంది మహిళా నాయకురాళ్లను వారు దారుణంగా వేధించారు, అవమానించారు. తనపై ఒక ఎమ్మెల్యే చేసిన అత్యంత హేయమైన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడానికి ఆర్కె రోజా వెళ్లగా, వాస్తవాలు స్పష్టంగా కళ్లెదుటే కనిపిస్తున్నా పోలీసులు తిరిగి ఆమెపైనే సందేహాలు వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది. టీడీపీ గుండాలను రక్షించేందుకు వారు ఏ స్థాయిలో తమ బాధ్యత, కర్తవ్యాన్ని మర్చి వ్యవహరిస్తున్నారన్నది చూపుతున్నాయి. నిజానికి ఒక్క రోజా విషయంలోనే కాదు. మాజీ మంత్రి విడదల రజని, కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికతో పాటు-, మా పార్టీకి చెందిన పలువురు నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో కూడా చాలా అవమానకర ఘటనలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోయింది. వారికి కనీస గౌరవ, మర్యాదలు దక్కడం లేదు. రోజాను దారుణంగా అవమానించిన ఎమ్మెల్యే భానుప్రకాష్‌ను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగన్ పేర్కొన్నారు.

# రాజకీయాల్లో రఫారఫా వ్యాఖ్యలేంటి..?

## ● వైకాపా నేతల తీరుపై మండిపడ్డ మంత్రి సత్యకుమార్

**అమరావతి,ఆంధ్ర ప్రగతి:**రపా రపా డైలాగ్ పై మంత్రి సత్యకుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో రపా రపా భాష వాడటం తప్పన్నారు. తప్పని తెలుసుకోవాల్సిందిపోయి సమర్ధించడం కరెక్ట్ కాదని తెలిపారు. సినిమాల్లో చెప్పినప్పుడు బయట చెబితే తప్పేంటంటారని.. సినిమాల్లో చేసేవన్నీ బయట చెప్పాలనుకోవడం తప్పే అని స్పష్టం చేశారు. సినిమాలో బాలకృష్ణ తొడకొడితే 20 సుమోలు గాల్లోకి ఎగురుతాయి. మహేష్ బాబు 20అంతస్థుల బిల్డింగ్ పైనుంచి రైలులోకి దూకుతారు. బయట అలా చేసి చూపించగలరా అని మంత్రి ప్రశ్నించారు. విషపూరిత వాతావరణంలోకి సమాజాన్ని నెట్టివేస్తున్నాం... మార్పు రావాలని కోరారు. ఇదిలా ఉండగా.. మాజీ మంత్రి పేర్ని నానిపై ఇటీవల కృష్ణా జిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో జరిగిన వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో రప్పా రప్పా అనటం కాదు చేసి చూపించండి.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పేర్ని నాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ టీడీపీ రాష్ట్ర నేత కనపర్తి శ్రీనివాసరావు.. అవనిగడ్డ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ బియ్యం దొంగ పేర్ని నాని.. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మరోవైపు పేర్ని నాని వ్యాఖ్యలపై అవనిగడ్డ నియోజకవర్గ టీ-డీపీ, జనసేన పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

# 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

## 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతామన్న అమిత్ షా

2027 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ శరవేగంగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ, 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి వేగవంతమైందని తెలిపారు.

గడిచిన పదేళ్లలో దేశాభివృద్ధి 60 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించినట్లు అమిత్ షా వెల్లడించారు. వాజ్ పేయి హయాంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, మోదీ పాలనలో నాలుగో స్థానానికి చేరుకుందని, త్వరలోనే మూడో స్థానానికి ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టేందుకు మోదీ సంకల్పించారని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రస్తుతం ఆర్థిక ర్యాంకింగ్స్‌లో అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే భారత్ కంటే ముందున్నాయని ఆయన గుర్తు చేశారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని అధిగమిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దీని కోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వాణిజ్య నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచ కంపెనీలను ఆహ్వానించడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

# జిల్లాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం.!

**ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి నెలరోజుల సమయం. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**నెలరోజుల తర్వాత... నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తి, నిల్వ, వినియోగం, రవాణా చేసే వ్యక్తులు, సంస్థలపై కఠినమైన చర్యలు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 19:**
జిల్లాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.
స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనలో భాగంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేసే నినాదంతో జిల్లాలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం పై నెల రోజులపాటు సమయం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెలరోజుల సమయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందన్నారు. నెలరోజుల సమయం తర్వాత ఇక నుంచి నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తి, నిల్వ, వినియోగం, రవాణా చేసే వ్యక్తులు, సంస్థలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (ఏపిపిసిబి), మున్సిపల్ మరియు పంచాయతీ శాఖలు, ఇతర సంబంధిత అధికార శాఖలు కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు ఆయా శాఖలు చర్యలు చేపడుతున్నాయన్నారు. ఈ క్రమంలో వాడకానికి నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులపై జరిమానాలు విధించే విధానాన్ని రూపొందించాయని పేర్కొన్నారు.
నిషేధిత ఎస్ యు పి ఉత్పత్తుల తయారీ మరియు దిగుమతి చేసిన వారిపై %-% ఏపీపీ సిబి అధికారులచే జరిమానాలు



ఏ. నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తి మరియు దిగుమతిపై.
1.మొదటి తప్పిదం: 50,000/- జరిమానా ం నిషేధిత ఉత్పత్తుల జప్తు.
2.రెండవ తప్పిదం: 1,00,000/- జరిమానా ం నిషేధిత ఉత్పత్తుల జప్తు ం ఫ్యాక్టరీ, యంత్రాల జప్తు ం అనుమతుల రద్దు ం పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 ప్రకారం శిక్షించుట.
బి. ఉత్పత్తిదారులు, దిగుమతిదారులు, ఈ-కామర్స్ సంస్థలు %-% నిల్వ, పంపిణీ చేసిన వారిపై
1.మొదటి తప్పిదం: 25,000/- ం కిలోకు 10/- జరిమానా ం ఉత్పత్తుల జప్తు
2.రెండవ తప్పిదం: 50,000/- ం కిలోకు 20/- జరిమానా ం ఉత్పత్తుల జప్తు ం శిక్షా చర్యలు.
మున్సిపల్, పంచాయతీ, గ్రామ, వార్డు కార్యదర్శులచే జరిమానాలు:
ఏ. వీధివ్యాపారులు %-% నిషేధిత ఉత్పత్తుల విక్రయంపై
1.మొదటి తప్పిదం: 2,500/- జరిమానా ం ఉత్పత్తుల జప్తు
2.రెండవ తప్పిదం: 5,000/- జరిమానా ం ఉత్పత్తుల జప్తు ం వ్యాపారం నిలిపివేత.
బి. దుకాణాలు/సంస్థలు/ప్రతిష్టానాలు
1.మొదటి తప్పిదం: 20,000/- జరిమానా ం ఉత్పత్తుల జప్తు
2.రెండవ తప్పిదం: 40,000/- జరిమానా ం ఉత్పత్తుల జప్తు ం లైసెన్సుల రద్దు ం శిక్షా చర్యలు.
రవాణా చేస్తున్న వారిపై %-% స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, రవాణా, కమర్షియల్ టాక్స్ శాఖలచే.
1.మొదటి తప్పిదం: 25,000/- ం కిలోకు 10/- జరిమానా ం ఉత్పత్తుల జప్తు.
2.రెండవ తప్పిదం: 50,000/- ం కిలోకు 20/- జరిమానా ం ఉత్పత్తుల, వాహనాల జప్తు ం పర్యావరణ చట్టం కింద శిక్షా చర్యలు
ప్రజలు, వ్యాపారులు, సంస్థలు తమ కార్యకలాపాల్లో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని వెంటనే మానుకోవాలని, లేకపోతే పై విధంగా కఠిన చర్యలు ఎదుర్కొవలసి వస్తుందని ఆయా శాఖల అధికారులు హెచ్చరిస్తున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ.

**ఆంధ్ర ప్రగతి గాజులపల్లె జూలై 19: ద**
వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా ఆర్ వెంకటరమణ గాజులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికముగా తనిఖీ చేయడమైనది. మరియు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర %-%స్వర్ణాంధ్ర కార్యక్రమములో భాగముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల పిచ్చి మొక్కలను జిల్లా వైద్యాధికారి, వైద్యాధికారులు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది కలసి తొలగించడం జరిగినది మరియు ఈ కార్యక్రమాన్ని ప్రతి 3 వ శనివారం పటిష్టంగా అమలు చేయవలెనని ఆదేశాలు జారీచేయడమైనది. మరియు గోపవరం చెంచు కాలనీలో సంచార చికిత్స కార్యక్రమాన్ని తనిఖీ చేయడమైనది. సంచార చికిత్స కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు పరచవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశాలు జారీచేయడమైనది. వైద్యాధికారులు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది సమయ పాలన తప్పని సరిగా పాటించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. ఈ తనిఖీ లో భాగముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లోని ఓ పి విభాగాన్ని మరియు అక్కడ వున్నటువంటి రోగులకు,వారికి అందె సేవలు మరియు చికిత్సలు,మందులు, వారి పట్ల వైద్యాధికారి మరియు వైద్య ఆరోగ్యసిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు. మరియు





ఓ పి విభాగములోని రికార్డులను మరియు రిపోర్టులను తనిఖీ చేయడమైనది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ఐ ఈ సి మెటీరియల్ ప్రదర్శన ను అవగాహన కొరకు ప్రజలకు మరియు రోగులకు అందుబాటులో ఉండే విధముగా ప్రదర్శించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. కాన్పు వార్డును పరిశీలించి కాన్పు కొరకు వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీ ని వీలైనంత వరకు నార్మల్ కాన్పు అయ్యే విధముగా జాగ్రత్త వహించవలేనని మరియు మాతాశిశు సంరక్షణ చర్యలు తీసుకోవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. బాలింత స్త్రీ కి మరియు పుట్టిన బిడ్డకు అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టవలేనని మరియు వారికి జె ఎస్ వై, జే ఎస్ ఎస్ కె కార్యక్రమాల క్రింద రావలసిన రాయితీలు సరైన సమయములో అందించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది.మందుల గది ని తనిఖీ చేసి అందులో రికార్డులను పరిశీలించడం జరిగినది మరియు ల్యాబ్ ను,వ్యాధినిరోధక టీకాల గదిని తనిఖీ చేయడమైనది. స్కూల్ లో వున్నటువంటి విద్యార్థులకు రెగ్యులర్ గా స్క్రీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించవలేనని మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించవలేనని లేనిచో కఠినమైనచర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్యాధికారులకు,సచివాలయ ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు ఆదేశాలు జారీచేయడమైనది.

# బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి.

**సనాతన, మనువాద మతోన్మాదంపై ప్రజల్లో కి తీసుకెళ్లాలి. ప్రజా పోరాటాల్లోకి ప్రజలను సమీకరించాలి.**

**సిపిఎం విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. ప్రభాకర్ రెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 19:**
బిజెపి నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతిఘటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలో ని టి. నరసింహయ్య భవన్ లో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు, విస్తృత స్థాయి సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. ఏసు రత్నం అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యతిథులుగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ధనలక్ష్మి లు హాజరయ్యారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, ఎం. నాగేశ్వరావు, రామచంద్రుడు, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, సనాతన మనువాద మతోన్మాద భావజాలన్నీ ప్రజల్లో చొప్పిస్తూ ప్రజల్లో, కార్మికుల్లో అనైక్యతను తీసుకొస్తుందన్నారు. ఈ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి బిజెపి చర్యలను ఎండగట్టాలన్నారు. రాష్టంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ మోడీ విధానాలకు అనుకూలంగా వ్యవహారిస్తున్నారు. జిల్లాలో పొగాకు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల ఆస్తులను కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలను అనుసరిస్తుందని,





ఆదాని, అంబానీలకు సహజ వనరులను ప్రజా సంపదను కారు చౌకగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. రాష్టంలో విద్యుత్ స్మార్ట్ మీటర్ల అమలు ఆ కోవకు చెందినవేనన్నారు. సంక్షేమ పథకాలకు నిధుల కోత విదిస్తూ ప్రజా సంక్షేమాన్ని ఆటకకేక్కించే పనిని బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఆయన విమర్శించారు. రాబోయే కాలంలో బిజెపి, కూటమి ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉదృతం చేయాలని ఆయన సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ధనలక్ష్మి మాట్లాడుతూ బిజెపి నాయకత్వం లోని మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. బిజెపి మనువాద భావజాలన్నీ ప్రజల్లోకి చొప్పించి మతోన్మాదన్ని రేకేత్తించే పని చేస్తూ ప్రజల మధ్య అశాంతిని రేకేత్తించే దుచ్చర్యలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు. కార్మికులకు సంబందించిన లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కోట్లాది మంది కార్మిక వర్గం జులై 9 న జరిగిన దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనడం ప్రధాని నరేంద్ర మోడీ విధానాలకు చెంప పెట్టన్నారు. కార్మిక వర్గాన్ని పెట్టుబడి దారులకు కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్ ల రద్దుకు కార్మిక వర్గం చైతన్యంతో పోరాటాల్లోకి వస్తున్నారన్నారు. కార్మిక వర్గం హక్కులను కాపాడటానికి వారిని ఐక్యం చేసి పోరాటాలకు సన్నద్ధం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్టంలో కూటమి ప్రభుత్వం మోడీ విధానాలను అనుసరించడం దురదృష్టకరమన్నారు. కార్మికుల పనిగంటలు 10 గంటలకు పెంచాలని ప్రభుత్వం జూన్ నెలలో జరిగిన క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం, మహిళలను రాత్రిళ్ల పూట పని చేయాలని నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య గా ధనలక్ష్మి అభివర్ణించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఆగష్టు 15 నుండి అమలు చేస్తున్నారని, తెలంగాణ, తమిళనాడు రాష్టాల్లో మాదిరి అమలు చేస్తామని చెప్పిన కూటమి నాయకులు ఎన్నికల ముందు చెప్పిన వాగ్దానాలను తుంగలో తొక్కుతున్నరని ఆమె వ్యాఖ్యానించారు. పల్లెవెలుగు, సిటీ సర్వీసులకే పరిమితం చేయకుండా రాష్ట్ర వ్యాప్త బస్సు లకు వర్తింప జేయాలని ఆమె డిమాండ్ చేశారు. అందుకు యుద్ధ ప్రాతిపాదికన 2 వేల బస్సు లను కొనుగోలు చేయాలని,10 వేల మందిని పర్మినెట్ ఉద్యోగులను తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళా సాధికారతను పెంచేందుకు బ్యాంక్ లో రుణాలు అప్పుల రూపంలో ఇస్తే వారు ఎక్కడి నుండి కడతారని ప్రశ్నించారు. మహిళలకు రుణాలతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపి చట్టాలను పటిష్టం చేయాలన్నారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ధనలక్ష్మి డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలం లోను గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కు ప్రజలను సమీకరించి పోరాటాల వైపు తీసుకురావాలన్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభమైన నేపథ్యంలో రైతంగానికి అవసరమైన విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రాజశేఖర్, రత్నమయ్య, ఎల్లయ్య, శ్రీకాంత్, శివరాం, రణధీర్, లక్ష్మణ్, కే ఎం డి గౌస్, తోట.మద్దులు, స్వాములు, స్వామన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జూలై 19:**ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు %డ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.. నేడు బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించడంతో పాటు కొన్ని సమస్యలకు పరిష్కారం చూపడం జరిగింది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. బనగానపల్లె మండలం, టంగుటూరు గ్రామస్తులు మారెమ్మ స్వామి గుడి దగ్గర నుండి సచివాలయానికి మరియు బీసీ కాలనీ వరకు సిమెంట్ రోడ్డు కావాలని, నడవడానికి కూడ వీలులేని పరిస్థితి ఉందని మంత్రి దృష్టికి తీసుకురాగా.. ఈ వర్షాకాలం సీజన్ పూర్తయిన తర్వాత సిమెంట్ రోడ్ నిర్మాణం చేపడతామని ప్రజలకు మంత్రి తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది.

# ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ఎన్ ఎల్ ఎం టీం సభ్యులకు వివరించాలి.

**-జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 19:**జిల్లాలో భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలను నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులకు క్లుప్తంగా వివరించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తమ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఎన్ ఎల్ ఎం టీం సభ్యులు మరియు జిల్లా అధికారులతో భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ... ఈనెల 19 నుంచి 29వ తేదీ వరకు జిల్లాలోని నంద్యాల, ఉయ్యాలవాడ, జూపాడుబంగ్లా, ఈ 3, మండలాలకు సంబంధించిన 8, పంచాయతీలలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. వీరికి మన జిల్లాలో భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయి వంటి విషయాలను క్షేత్రస్థాయిలో క్లుప్తంగా వివరించాలన్నారు.ఇందులో ముఖ్యంగా వ్యవసాయ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతి రాజ్, హౌసింగ్, గ్రామపంచాయతీలలో అమలు చేసే డిజిటల్ పంచాయతీలు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, డిఆర్ డిఎ అమలు చేసే సంక్షేమ పథకాలకు సంబంధించిన పనులను అధికారులందరూ సమన్వయంతో కోఆర్డినేషన్ చేసుకొని వారికి చూపించాలన్నారు.ఇందులో బెస్ట్ ప్రాక్టీస్ ఏమైనా ఉన్నట్లయితే అందుకు సంబంధించిన వీడియోలు, సమాచారాన్ని వారికి ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ, వ్యవసాయ శాఖ, జిల్లా పంచాయతీ అధికారి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హలో విద్యార్థి చలో విజయవాడ

**పిడిఎస్యు మహాధర్నను జయప్రదం చేయండి.**

**పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు షైక్.షాహీద్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 19:**
రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 25 న విజయవాడలో ధర్నా చౌక్ జరగబోయే మహాధర్నా జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్యూ జిల్లా ఉపాధ్యక్షుడు షైక్.షాహీద్‌తెలిపారు. నంద్యాల పట్టణంలోని పిడిఎస్యు కార్యాలయంలో 25వ తేదీన మహాధర్నా గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిందని, కానీ విద్యా రంగ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. రాష్ట్రంలో పాఠశాల విలీన ప్రక్రియ వలన వేలాది పాఠశాలలు మూతపడుతున్నాయని తెలియజేశారువిద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని.విద్యారంగంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థల్లో వివిధ రకాల పేర్లతో జరుగుతున్న ఫీజుల దోపిడీ అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) డిమాండ్ చేశారు.కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల వారు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక రకాల పేర్లతో విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, యూనిఫారం,స్పెషల్ ఫీజు పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు.విద్యార్థులకు రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, అదనపు బకాయి పడిపోయింది అని తెలియజేశారు. జీవో 77 వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కేజీ నుంచి పీజీ వరకు విద్యకు దూరము అవుతున్నారని తెలియజేశారు.2024-25లో తల్లికి వందనం పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు . నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు తక్షణమే అమలు చేయాలి డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్,కుక్, కమాటి, వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెరగకపోవడం వంటి సమస్యల పరిష్కారానికి జూలై 25న విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ నాయకులు ధను,వినయ్,హరి, కిరణ్,వంశీ,నాయక్,వసీం,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## తుంగభద్ర నదిపై వరదకాలువ నిర్మించాలి .




**ఆంధ్ర ప్రగతి కౌతాళం జూలై 19:** కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గానికి సంబంధించిన సిపిఎం పార్టీ పార్టీ సభ్యులు, సానుభూతిపరుల రాజకీయ శిక్షణ తరగతులు సేవా సంఘం నందు పార్టీ కన్వీనర్ బి ఈరన్న అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆనందబాబు, సీనియర్ నాయకులు కే మల్లయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం ముందుగా వర్షాలు రావడం వల్ల ప్రాజెక్టులన్ని నిండి జూలై నెలలోనే డ్యాముల నుంచి నదులకు నీళ్లు వదలడం జరిగినది .ఇప్పటినుంచి నవంబర్ వరకు వర్షాలు వచ్చినా ఆ వరద నీళ్లు 80నుంచి100 టీఎంసీల నీళ్లు వృధాగా సముద్రం పాలవుతున్నాయి .ఆ నీటిని మనం ఉపయోగించుకుంటే కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలమవుతుంది అని వారు అన్నారు. గతంలో రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ సుబ్బారాయుడు గారు ఈ వరద కాలువ నివేదికలు రాష్ట్ర ప్రభుత్వ%శీ% కు ,అధికారులకు తెలియజేసిన ,ఈ అధికారులు ఆ ధ్యాసలో లేరు అని వారు అన్నారు. మంత్రాలయం నియోజకవర్గం నుంచి ఈ మధ్యకాలంలో వలసలు విపరీతంగా పెరిగినాయి. వలసల నివారణ కొరకు, అప్పుల బాధ నుంచి ప్రజలు ఆత్మహత్యల నుంచి ఈ ప్రాంతాన్ని రక్షించాలంటే రైతులకు సాగునీరు అవసరమని వారు అన్నారు. ఈ కూటం ప్రభుత్వం సంవత్సర%శీ% పూర్తయిన సందర్భంగా సంబరాలు జరుపుకుంటున్నారు. ప్రజలకు, అసంఘటిత కార్మికులకు, రైతులకు ఏమి మేలు చేసినారని సంబరాలు చేసుకుంటారని వారు అన్నారు.గత జగన్ ప్రభుత్వంలో మోటార్లకు మీటర్లు బిగించడానికి ప్రయత్నం చేస్తే యువ గలం పేరుతో లోకేష్ రాష్ట్ర మొత్తం తిరిగి మోటర్లు బిగిస్తే పగలగొట్టండిని గట్టిగా ప్రజలకు చెప్పి ,ప్రస్తుతం ఈ ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లు ప్రభుత్వ ఆఫీసులకు వ్యాపార అంగళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించినారు. స్మార్ట్ మీటర్లు ఇండ్లలో ఉన్న పాత మీటర్లు తీసి ,కొత్తగా స్మార్ట్ మీటర్లు బిగించడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది .కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏమి చెపితే అది చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధం చేస్తూ ప్రజల మీద భారాల మోపుతూ ఆదాని, అంబానీలకు ఊడిగం చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని వారు అన్నారు. రాబోయే కాలంలో మీరందరూ ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను, రైతులను ,,ఉద్యోగస్తులను, చైతన్యవంతం చేస్తూ పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేయడానికి మీరందరూ సిద్ధంగా ఉండాలని వారు పిలుపు ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పెద్దకడబూరు తిక్కన్న, నాగిరెడ్డి, కోసిగి రాముడు, వీరేష్, కౌతాళం మండలం చిన్న మారయ్య, ఉల్లిగయ్య ,గిరప్ప ,రామలింగ, నగేష్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం సమిష్టి పోరాటాలు చేయాలి.

### అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.

### ఆర్ఎ స్పీ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి. -రాష్ట్ర కన్వీనర్ సుబ్బరాయుడు






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 19:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలపై పోరాటంతోపాటు ఆర్ ఎస్పి పి పార్టీ తో పాటు ప్రజా సంఘాలను అభివృద్ధికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నంద్యాలలోని రెవెన్యూ భవనంలో ఆర్ఎస్పీ నంద్యాల జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు జరిగాయి. తరగతులకు ముఖ్య అతిథులుగా వచ్చేసిన రాష్ట్ర కన్వీనర్ సుబ్బరాయుడు జెండా ఆవిష్కరించి ప్రారంభించడం జరిగింది. మొదటిరోజు శిక్షణా తరగతులలో భాగంగా యూటీయూసీ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసులు ఆర్ఎస్పి పార్టీ కార్మిక ఆరోగ్య పార్టీ కార్మికుల పక్షాన, నిరంతరం పోరాఇండ్లు లేని పేదప్రజల పక్షాన పో రాటం చేయడంలో కార్యకర్తలు నాయకులు ముందుండాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం అన్ని జిల్లాలలో పార్టీ అనుబంధ సంఘాలలు అయిన విద్యార్థి, మహిళా, యువజన, రైతు సంఘాలను అభివృద్ధికై కృషి చేయాలని పిలవంచారు. అలాగే ఆ ర్ వై ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో వున్నా రెండు లక్షల ముప్పై వెల పోస్టులు భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడం కోసం యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్ ఎస్ పి నాయకులు గోపి,రాము, లక్ష్మీదేవి, విజయ, కేశవ, తిమ్మక్క తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బాల అకాడమీ పాఠశాల నందు

### ఆసక్తికరంగా సాగిన ఊదారంగు ఆక్టివిటీ







**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జులై 19:** బాల అకాడమీ పాఠశాలలో శనివారం నాడు రంగులు – ప్రత్యేకతలు కార్యక్రమంలో భాగంగా వంగపండు రంగు ఆక్టివిటీ చిన్నారులు మరియు ఉపాధ్యాయ బృందం ఎంతో ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు వంగపండు దుస్తులు ధరించి, వంగపండు రంగు ఆట వస్తువులు తీసుకొని వచ్చారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల కరెస్పాండెంట్ శ్రీ ఎం.జి.వి.రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీ లత మాట్లాడుతూ ఇంద్రధనస్సు లోపలి అంచున ఉన్న ఏడవ రంగు వైలెట్ అనగా వంగపండు రంగు. ఈ రంగు ని ఊదారంగు అనికూడా పిలుస్తారు. వైలెట్ అనే మొక్క యొక్క పుష్పం నుండి ఈ పేరు వచ్చింది. ఈ వంగపండు రంగు మాయాజాలన్ని, సమృద్ధి మరియు సంపదను సూచిస్తుంది తెలివిని మరియు నియంత్రణ శక్తిని పెంచే రసాయనాలను ఉత్పత్తి చేసే శక్తి గలది అని వంగపండు రంగు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరెస్పా%శీ%డెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత చిన్నారులు మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## రైతునగర్ లో రిజిస్ట్రేషన్లు కాకపోవడానికి

# కారణం ఏమిటి..?

**...నాలుగు నెలలుగా రిజిస్ట్రేషన్ లు కాక ప్రజలు ఇబ్బందులు.**

**... ఇళ్లు,స్థలాలు కొన్నవారి పరిస్థితి అగమ్యగోచరం. ...ప్రభుత్వానికి భారీ గండి.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 19:**

నంద్యాల జిల్లా కావడంతో సొంతింటి కల నెరవేర్చుకోవాలి అనుకున్న ప్రజలకు రిజిస్ట్రేషన్ శాఖ షాక్ కొట్టిస్తుంది. పట్టణంలో స్థలాలు కొనేకంటే బెంగళూరు, హైదరాబాద్ ప్రాంతాల్లోనే చౌకగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో తిని,తినక కాసింత డబ్బు కూడబెట్టుకొని పట్టణ శివారులు తక్కువ ధరకు స్థలాలు లభించడంతో పలువురు ఇళ్లు,స్థలాలు కొనుగోలు చేశారు. నంద్యాల పట్టణం పెరిగిపోవడంతో అందరి దృష్టి రైతునగర్ వైపు మళ్ళింది. చుట్టూ ప్రక్కల వాగులు,వంకలు, బ్రిడ్జీలు ఉండడంతో అధికంగా పేద ప్రజలు రైతునగర్ లో కొనుగోలు చేశారు. కొందరు సగం,మరికొందరు టోకెన్ అడ్వాన్సులు ఇచ్చారు. కొనుగోలు చేసిన వారికి అసలు విషయం తెలిసి కళ్ళు బైర్లు కమ్మాయి. రైతునగర్ లో ఇళ్ళు,స్థలాలు రిజిస్ట్రేషన్లు చేయడం లేదని తెలుసుకొని ఏమి చేయాలో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లా కావడంతో పేద,మధ్య తరగతి ప్రజలు ఎంతో సంతోషించారు. ప్రభుత్వం పేదలకు స్థలాలు,టిడ్కో గృహాలు ఇస్తామని ఊరించి,ఊరించి వేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్న పేద ప్రజల సొంతింటి కలలు నెరవేరడం లేదు. కొందరికి అదృష్టం బాగుంది పిల్లలకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు లభించాయి. సొంత ఊరును విడిచిపెట్టలేని పెద్దలు ఉన్నంతలో స్థలం కానీ ఇళ్ళు కాని బ్యాంక్ లు,వడ్డీలకు తీసుకొని కొందరు కొనుగోలు చేశారు. కొనుగోలుదారులు ఆనందంగా తాము కొన్న స్థలాలు, ఇళ్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వెళ్లిన వారికి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు రైతునగరం లో రిజిస్ట్రేషన్ల చెయ్యము అని చెప్పడంతో కొన్నవారికి బైర్లు కమ్ముతున్నాయి. గత నాలుగు నెలలుగా ఇళ్ళు,స్థలాలు కొనుగోలు చేసినవారు రిజిస్ట్రేషన్ లు ఎందుకు చేయడం లేదని గత నాలుగు నెలలుగా తిరుగుతున్నా అధికారుల వద్ద స్పందన కరువైంది. ఒకవైపు బ్యాంక్ లోన్లు,వడ్డీలు తడిసి మోపడవుతున్నాయి. మరో వైపు రైతునగర్ లో బూమ్ వస్తుందని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,మరి కొందరు వడ్డీలకు ఇస్తే తిరిగి రావని స్థలాలు కొనుగోలు చేశారు. స్థలాలు అమ్మినా రిజిస్ట్రేషన్ల కాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇళ్ళు,స్థలాలకు రిజిస్ట్రేషన్ లు చేస్తే ప్రభుత్వానికి భారీ ఆదాయం వస్తుంది. గత నాలుగు నెలలుగా ఆ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ లు జరగకపోవడంతో ప్రభుత్వానికి భారీ గండి పడుతుంది. స్థలాలు,ఇల్లు ఎలాంటి వివాదాలు లేకపోయినా రైతునగర్లో రిజిస్ట్రేషన్ లు ఎందుకు కావడం లేదో అర్థం కానీ పరిస్థితి. అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో న్యాయ శాఖ మాత్యులు ఎం.ఎం.డి.ఫరూక్ ను కలిసేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. నాయకులు,అధికారులు రైతునగర్ లో రిజిస్ట్రేషన్ లు అయ్యే విధంగా చూడాలని కోరుతున్నారు.

## ప్రతి కార్యాలయంలో తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

### స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి. -స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 19:**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యాలయాల పరిసర ప్రాంతాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సిబ్బందిని ఆదేశించారు. శనివారం సాయంత్ర కలెక్టరేట్ లో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచాంద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఇందులో భాగంగా కలెక్టరేట్లోని ప్రతి కార్యాలయంలో తమ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అధికారులు సిబ్బంది కలిసి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ ఆవరణలో చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే కలెక్టరేట్ కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టరేట్ పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను ఏరి వేసి శ్రమదానం చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత పెంపొందించడానికి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్ లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

## పేద మైనార్టీ వర్గాల ఇళ్లను బుల్డోజర్లతో

# కూల్చడం వెంటనే ఆపాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 19:**
సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా దేశవ్యాప్త నిరసనలో భాగంగా నంద్యాల పట్టణంలోని స్థానిక గాంధీ చౌక్ నందు అస్సాంలోని పేదలు మరియు మైనార్టీలపై అస్సాంలోని బిజెపి ప్రభుత్వం బుల్డోజర్లతో వారి ఇళ్లను కూల్చడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ డి పి ఐరాష్ట్ర ఉపాధ్యక్షులు హఫీజ్ అతావుల్లా ఖాన్ మాట్లాడుతూ అస్సాంలోని బిజెపి ప్రభుత్వం రాక్షతత్వంగా వ్యవహరిస్తుందని పేదలు, అణగారిన వర్గాల మరియు మైనార్టీ వారికి చెందిన ఇండ్లను బుల్డోజర్లతో కూల్చివేయడం అన్యాయమని ఇటువంటి మూర?పు చర్యలను మరియు రాజ్యాంగ విధ్వంస చర్యలను ప్రభుత్వం వెంటనే ఆపాలని దీనిని ప్రతి ఒక్క భారతీయుడు తీవ్రంగా ఖండించాలని తెలిపారు. ఎస్ డి పి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ.. 2014 తర్వాత కేంద్రంలో మరియు అస్సాంలో అధికారంలో వచ్చిన బిజెపి కేవలం మత రాజకీయాలు చేస్తూ ముఖ్యంగా మైనార్టీలను హింసించి, మైనార్టీలను బూచిగా చూపించి మెజారిటీ ఓట్లు పొందాలనే ప్రయత్నంలో భాగంగానే ఎల్లవేళలా మైనార్టీలను ఇబ్బందులకు గురి చేస్తుందని అందులో భాగంగానే అస్సాంలోని 1080 మంది పేదల మరియు






మైనార్టీ వర్గాల గృహాలను రాత్రికి రాత్రి కూల్చివేసి అక్కడ ఉంటున్న వారిని తరిమేయడం జరిగిందని దానికి వ్యతిరేకంగా స్థానికులు నిరసన వ్యక్తం చేస్తే పోలీసులతో లాఠీచార్జ్ చేయించి ఫైరింగ్ కూడా జరపడం చాలా హేయమైన చర్య అని ఇటువంటి మతోన్మాద పార్టీని ప్రతి ఒక్కరూ కలిసి వ్యతిరేకించాలని మరియు ఈ బీజేపీ సిద్ధాంతాలను భూస్థాపితం చేసే వరకు సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతుందని మరియు ముఖ్యంగా ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో అక్కడ బాధితులకు సహాయ అర్థం గా ముందుంటామని తెలిపారు మరియు వెంటనే అస్సాం ప్రభుత్వము ఇటువంటి హేయమన చర్యలను ఆపాలని, కూల్చిన ఇళ్లను తిరిగి నిర్మించి ఇవ్వడం వారి బాధ్యత అని,వెంటనే బాధితులకు సహాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర నాయకులు బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ దేశంలో ఎల్లవేళలా మైనార్టీలను,కమ్యూనిస్టులను రైతులను, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వం గద్దె దిగేదాకా పోరాడుతామని మరియు బిజెపికి వ్యతిరేకంగా ఎవరు పోరాడిన వారికి అండగా ఉంటామని తెలుపుతూ అస్సాంలోని బాధితులకు వెంటనే న్యాయం జరిగేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్డిపిఐ నంద్యాల అసెంబ్లీ వి హనీఫ్ ఉపాధ్యక్షులు మాజిద్ ఖాన్ కార్యదర్శి సులేమాన్,సుల్తాన్ అసెంబ్లీ నాయకులు అక్తర్ హుస్సేన్,రిజ్వాన్ ఆలం, కరీముల్లా, సోహైల్, సిద్ధిక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 జులై 2025

# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

**పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలి.**

**రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్.**

**ప్లాస్టిక్ వాడటం వల్ల ఎన్నో అనర్థాలు.**

**ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కఠిన చర్యలు.**

**జిల్లా కలెక్టర్ జి రాజకుమారి.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 19:** నంద్యాల జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో కృషి చేయాలనిరాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో "స్వచ్ఛత ప్లాస్టిక్ నిర్మూలన"కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ...అధికారులు ప్రజాప్రతినిధులు స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. నంద్యాల మున్సిపాలిటీలో దాదాపు 700 మంది సిబ్బంది పనిచేస్తున్నారని వీరందరూ సమన్వయంతో పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు విరివిగా చేపట్టాలన్నారు. మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాలపై దృష్టి పెట్టి నివారించాలన్నారు. బ్రాందీ షాపులు, హొటల్ల దగ్గర డిస్పోజబుల్ గ్లాసులు వేసి ఆ ప్రాంతాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారని వీటిపై పోలీస్, మున్సిపల్ యంత్రాంగం దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో మొక్కలు పెంచి పచ్చదనాన్ని పెంపొందించడంతోపాటు డ్రైనేజీ కాలువలు, రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోడ్ల పైన ఎక్కడపడితే అక్కడ తోపుడు బండ్లు పెట్టి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తూ తోపుడుబండ్లపై కుళ్ళిపోయిన తినుబండారాలు విక్రయిస్తుంటారని వీటిపై ఫుడ్ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పి-4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు విశేష కృషి చేస్తున్నారని పట్టణంలోని ధనవంతులందరూ ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

నంద్యాల జిల్లాలో ఎన్నో వనరులు ఉన్నాయని ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజలకు తెలియజేసి వారికి అవగాహన కల్పించాలన్నారు.

ప్రస్తుత వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని శుభ్రత పాటించాలన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ....ఈ ఏడాది మొదటి నెల జనవరి నుంచి స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జరుపుకుంటున్నామని ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములై మన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల ఒక్కొక్క కాన్సెప్ట్ తో ఒక్కొక్క కార్యక్రమం చేపట్టి పరిశుభ్రతపై ప్రజలను చైతన్యవంతులు చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ కవర్లు డిస్పోజబుల్ గ్లాసులు పూర్తిగా నివారించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్లాస్టిక్ బ్యాన్ చేస్తే వాటి ఉత్పత్తిదారులు నష్టపోకుండా వారికి ప్రత్యామ్నాయ ఉపాధి జూట్ బ్యాగ్స్, పేపర్ బ్యాగ్స్ తయారుచేసి ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలన్నారు.



ప్లాస్టిక్ వాడటం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని వీటిని దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ ఉత్పత్తిదారులు కొంత సమయం తీసుకుని వీటిని పూర్తిగా నివారించాలన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ప్లాస్టిక్ వాడకూడదని చెప్పుతున్నప్పటికీ ఇంకా వాటిని వినియోగించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ముఖ్యంగా వ్యాపారస్తులు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని అదేవిధంగా వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేయాలనుకున్నప్పుడు ఇంటి దగ్గర నుంచే బ్యాగులు తీసుకెళ్లాలన్నారు.

దీంతో ప్లాస్టిక్ బ్యాగులు తిరిగి మన ఇంటికి రావు మన పరిసరాలు అపరిశుభ్రం కావన్నారు. ప్లాస్టిక్ ను కాల్చి వేయడం వల్ల వాటి నుంచి వచ్చే రసాయనాలతో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని మనకు ఎటువంటి చెడు వ్యసనాలు లేనప్పటికీ మనం చేస్తున్నటువంటి పనులు అపరిశుభ్రత వాతావరణం వల్ల జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. కావున ఈ విషయాలను ప్రతి ఒక్కరూ దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.

# మన దేశ తొలి స్వాతంత్ర్య సమరయోధుడు మంగళ్ పాండే సేవలు చిరస్మరణీయం.

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మ ద్ రఫి.**



**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 19:** డోన్ పట్టణం నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధులు మంగళ్ పాండే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు.వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారులిమన భారతదేశనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కావాలని కలలుకన్న మహనీయుడు అతడు. బ్రిటిష్ వారి గుండెలో చలి జ్వరం పుట్టించిన మన భారతదేశ సింహస్వప్నం శ్రీ మంగళ్ పాండే. మన దేశ స్వతంత్ర్య సంగ్రామంలో బొబ్బిలిపులిల పోరాడిన ధీరుడు. శ్రీ మంగల్ పాండే గారు 19 జులై 1827న ఉత్తరప్ర దేశ్‌లోని నగ్వ గ్రామంలో దివాకర్, అభైరని పాండే లకు జన్మించాడు. ఈయన సిపాయిల తిరుగుబాటులో కలకత్తా దగ్గర బారక్ పూర్ వద్ద మార్చి 29, 1857, ల్యూటినెంట్ బాగ్ వద్ద, బ్రిటిష్ అధికారిని కాల్చి చంపాడు. ఇందుకు కారణం బ్రిటిషు వారు సిపాయిలకు ఆవు కొవ్వు మరియు పంది కొవ్వును పూసి తయారుచేసిన తూటాలు ఇచ్చేవారు. ఆ తూటాలని నోటితో కొరికి తొక్క తొలిగిస్తేనే పేలుతాయి. హిందూ ముస్లిం ఇద్దరికీ నచ్చలేదు. ఈయన ఈస్ట్ ఇండియా కంపెనీ 34వ బెంగాల్ రెజిమెంట్ యందు ఒక సిపాయి. ప్రప్రథమ స్వాతంత్ర్య సమర యోధుడు. సుమారు రెండుశతాబ్దాలు మన దేశాన్ని తమ గుప్పెట్లో పెట్టుకుని పరిపాలించిన బ్రిటిష్ వారిపై యుద్ధాన్ని ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. అప్పటివరకూ బ్రిటిష్ వారి పెత్తనానికి తలొగ్గి వాళ్ళు చేస్తున్న అరాచకాలు, అవమానాలు మౌనంగా భరించిన భారతీయుల ఆలోచనలను స్వేచ్ఛా స్వాతంత్ర్యాల సాధన వైపు మళ్లించిన ఘనత మంగళ్ పాండేదే.బ్రిటిష్ సార్జెంట్ మీద దాడిచేసి అతని సహాయకుడిని గాయపరచాడు. దానికి సార్జెంట్.. మంగళ్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి పాండేను బంధించాలని జమిందార్‌ను ఆజ్ఞాపించాడు. జమిందార్ కూడ వారి ఆజ్ఞను తిరస్కరించడం ద్వారా సిపాయిల తిరుగుబాటు మొదలైంది. బ్రిటిష్ వారిని భారత సిపాయిలు ఊచకోత కోశారు. దీంతో మంగళ్ పాండేను, జమిందార్‌ను బ్రిటిష్ ప్రభుత్వం పట్టుకొని 1857 ఏప్రిల్ 8 న ఉరితీసింది. పాండే స్ఫూర్తితో మధ్య భారతదేశంలో అనేక మంది మహనీయులుస్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడారు. సిపాయిల తిరుగుబాటు తర్వాత సంభవించిన కీలక పరిణామం... ఈస్టిండియా కంపెనీ శకం ముగియడం. దాని స్థానంలో ఇంగ్లండ్ ప్రభుత్వం వైస్రాయ్‌లను, గవర్నర్ జనరల్స్‌నీ పెట్టి భారతదేశాన్ని పాలించింది. ఆ తర్వాత 1885 నుంచి 1947 వరకు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిందే... మన భారత జాతీయోద్యమం.మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శ్రీ మంగళ్ పాండే గారి సేవలకు గుర్తుగా ప్రభుత్వం 1984లో పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది. మంగళ్ పాండే లాంటి దేశభక్తుల ద్వారా యువత మరియు మనమంత ప్రేరణ పొందాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

## శ్రీ జి టి ఆర్ ఎం జూనియర్ కళాశాలలో పుస్తకాల పంపిణీ.

**కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు.**



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూలై 19:** మండల పరిధిలోనిశ్రీ గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాల ఎర్రగుంట్ల నందు విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమన రాష్ట్ర ప్రభుత్వం సౌజన్యంతో పంపిన టెక్స్ట్ బుక్కులు, నోటు పుస్తకాలు మరియు రికార్డ్ పుస్తకాలను ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులందరికీ పంపిణీ చేయడమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు ఏఅందరూ పాల్గొన్నారు.

## బ్రాహ్మణ చెరువుకు జలహారతి.



**ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు జూలై 19:** బండి ఆత్మకూరు మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన బ్రాహ్మణ చెరువుకు శనివారం జలహారతి పూజలు నిర్వహించారు. నంద్యాల చిన్న నీటి జల వనరుల శాఖ డి ఈ మురళీకృష్ణ, ఏఈ అర్జున్ సింగ్, చెరువు సాగు నీటి సంఘం అధ్యక్షులు మద్దినేని పాల శంకర్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ప్రస్తుతం వానకారు పంటలకు రైతులు వారినార్లు పోసుకునేందుకు నీటి అవసరం ఉన్నందున చెరువు తూము ద్వారా నీటి విడుదల చేయడం జరిగిందన్నారు. నారాయణాపురం టిడిపి నాయకులతో పాటు ఆయకట్టు రైతులతో కలిసి జల హారతి కార్యక్రమం నిర్వహించాన్నారు. ఈ మేరకు పంట కాలువలకు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా పాల శంకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలయాల్లో దేవతా మూర్తులకు పూజలు చేసిన విధంగా సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల వద్ద కూడా గంగమ్మకు జలహారతులు ఇచ్చే విధంగా సాంప్రదాయం రావాలన్నారు. కార్యక్రమంలో ఎన్ కృష్ణుడు, వెంకటసుబ్బయ్య, ఖాదర్ బాషా, నాగిరెడ్డి, అనంతయ్య, నీటి సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.



# స్వచ్ఛత లో డోన్ ను అగ్రస్థానంలో నిలుపుదాం.

**డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్. డోన్ పురపాలక సంఘ వైస్ చైర్మన్ కోట్రికే హరికృష్ణ.**

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ జులై 19:** డోన్ పురపాలక సంఘం పరిధిలో ప్రతినెల మూడో శనివారం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జూలై నెలకు వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలని శనివారం డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, డోన్ పురపాలక సంఘ వైస్ చైర్మన్ కోట్రికే హరికృష్ణ, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణం నుండి పాత బస్టాండ్ లోని గాంధీ చౌక్ వరకు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బందితో పాటుగా మెప్మా బృందము మరియు సెల్ఫ్ హెల్ప్ గ్రూపు వారు, ప్రజలు ర్యాలీగా బయలుదేరి మహాత్మా గాంధీ విగ్రహం చుట్టూ మానవహారం చేస్తూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అలాగే పర్యావరణం కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే స్థానిక జడ్పీ గర్ల్స్ హై స్కూల్ నందు డోన్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మై మున్నీసా బేగం అధ్యక్షతన విద్యార్థినిలకు "ఎండ్ ది ప్లాస్టిక్ పొల్యూషన్ " దీని యొక్క విశిష్టతను తెలుపుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకమును పూర్తిగా నిషేధించే వైపుగా అడుగులు వేసి పర్యావరణాన్ని కాపాడాలని భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని తెలియపరచడం జరిగినది. డోన్ అత్యంత పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని పట్టణ ప్రజలకు,డోన్ మున్సిపల్ కమిషనర్ ఎస్. ప్రసాద్ గౌడ్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పిలుపునిచ్చారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వంటి వాటిని పడేయవద్దని డోన్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేస్తోందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో డోన్ పట్టణాన్ని అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. ప్రజలందరు ఆరోగ్యం, కాలుష్యం పై అవగాహణ కలిగిఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు.నీటిని వృధా చేయకుండ జలసంక్షోభాన్ని అరికట్టాలని,డోన్ మున్సిపల్ కమిషనర్ ఎస్. ప్రసాద్ గౌడ్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి. రఘు, ఏఈ సురేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమంత రెడ్డి, డోన్ పట్టణం అన్ని సచివాలయాల శానిటేషన్ సెక్రటరీలు, బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గుండె సమస్యలకు నూతన పరిష్కారం కనుగొన్న
# కె.ఎల్.యు పరిశోధనా విద్యార్థిని శ్రేయ.



**ఆంధ్ర ప్రగతి గుంటూరు, జూలై 19:** కె.ఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని ఫార్మసీ కళాశాలలో పరిశోధన విద్యార్థిని శ్రేయ కొసనం గుండె సంబంధిత సమస్యలకు మొక్కల ఆధారిత చికిత్సలతో నూతన పరిష్కారాలను కనుగొన్నట్లు కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రాజేశ్వరి పసుపుల మార్గదర్శకత్వంలో గుండె సంబంధిత వ్యాధులపై పరిశోధన చేసిన శ్రేయ కొసనం గుండెకు ఏర్పడే పలు రకాల సమస్యలకు సాంప్రదాయ మొక్కల నుండి పలు రకాల ఔషధాలు తయారు చేయవచ్చుననే పరిశోధనా పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. అందుకు గాను శ్రేయ కొసనం కెఎల్ ఫార్మసీ కళాశాల నుండి పిహెచ్డి డిగ్రీని అందుకున్నట్లు తెలిపారు. ఆమె చేసిన పరిశోధనను మెడికల్ పరిభాషలో 'ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మిథైల్ గ్లైకోసైడ్ అండ్ సిన్నమోయిల్ డెరివేటివ్ ఫ్రమ్ అగనోస్మా డైకోటోమా ఎగైనెస్ట్ మయోకార్డియల్ ఇస్కీమియా - రిపెర్ఫ్యూజన్ ఇంజురీ, ఇంటిగ్రేటింగ్ కంప్యూటేషనల్ టెక్నిక్స్ విత్ సెల్ లైన్ వాలిడేషన్ యూజింగ్ హెచ్9సి2 కార్డియో మయోసైట్స్' అని పేర్కొంటారన్నారు. తన థీసిస్‌కు గాను కె.ఎల్.యు ఫార్మసీ కళాశాల వారు శ్రేయ కొసనంకు పిహెచ్డి ప్రదానం చేసినట్లు తెలిపారు. సాంప్రదాయ ఔషధ మొక్కల నుండి నెట్‌వర్క్ ఫార్మకాలజీ ద్వారా బహుళ-లక్ష్య చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడంపై ఆమె పరిశోధన దృష్టి సారించినట్లు తెలిపారు. హెచ్9సి2 సెల్ నమూనాలలో ప్రయోగాత్మక ధ్రువీకరణతో గణన అంచనాను కలపడం ద్వారా, ఆమె పని అనువాద, బహుళ విభాగ విధానాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమగ్ర అధ్యయనం సాంప్రదాయ వైద్యం, ఆధునిక ఔషధ శాస్త్రాన్ని వారధిగా చేసుకుని, సంక్లిష్ట గుండె పరిస్థితులను లక్ష్యంగా చేసుకుని మొక్కల ఆధారిత చికిత్సలకు నూతన దిశలను అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమెను కెఎల్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చక్రవర్తి, డైరెక్టర్ డాక్టర్ బుచ్చి నాయుడు, ఆర్ ప్యాక్ చైర్మన్ డాక్టర్ నరేంద్ర అభినందించారు.గుంటూరుకు చెందిన మాజీ శాసనసభ్యులు, ప్రభుత్వ మాజీ విప్ లింగంశెట్టి ఈశ్వరరావు మనమరాలు చి.శ్రేయ... పారిశ్రామికవేత్త కొసనం రామారావు - శ్రీమతి భారతి దంపతుల కుమార్తె కావడం విశేషం.

# నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య సదస్సు.

**యశోద ఆసుపత్రి నిపుణుల ప్రసంగాలు.**

**రోబోటిక్ శస్త్ర చికిత్సలతో మెరుగైన ఫలితాలు: ప్రముఖ యురాలజీ సర్జన్ :డాక్టర్ గోపీచంద్.**

**క్రమబద్ధమైన ఆహారపు అలవాట్లు మల బద్ధకం దూరంగా ఉంచుతాయి. ప్రముఖ జీర్ణాశయ వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి.**




ప్రసంగిస్తున్న ప్రముఖ జీర్ణాశయ వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర రెడ్డి.



ప్రసంగిస్తున్న ప్రముఖ యూరాలజీ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ గోపీచంద్.



డాక్టర్ గోపీచంద్ ను జ్ఞాపకతో సత్కరిస్తున్న ఐఎంఏ నంద్యాల



డాక్టర్ చంద్రశేఖర రెడ్డిని జ్ఞాపకత సత్కరిస్తున్న ఐఎంఏ నంద్యాల వైద్యులు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 19:**
భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ సహకారంతో మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో "యూరాలజీ, జీర్ణాశయ చికిత్సలలో ఆధునిక విధానాలు" అన్న అంశంపై నంద్యాల ప్రాంత వైద్యులకు వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. సదస్సులో యశోద హాస్పిటల్ సీనియర్ యూరాలజీ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ గోపీచంద్ "రోబోటిక్ శస్త్ర చికిత్స-ప్రయోజనాలు"అన్న అంశంపై ప్రసంగిస్తూ రోబోటిక్ శస్త్ర చికిత్స వలన మూత్రపిండాలు, మూత్రశయం, ప్రోస్టేట్ శస్త్ర చికిత్సలలో మరింత మెరుగైన నిర్దిష్ట ఫలితాలు సాధించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గుతుందన్నారు. శస్త్ర చికిత్స నిపుణులు రోబోటిక్ యంత్రాన్ని సమన్వయం చేస్తారన్నారు."మల బద్ధకం పై అపోహలు"అన్న అంశంపై యశోద ఆసుపత్రి ప్రముఖ జీర్ణాశయ వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ క్రమబద్ధమైన ఆహారపు అలవాటు, ఆహారంలో తగిన మోతాదులో పీచుపదార్థాలు వాడడం ద్వారా మల బద్ధకం లేకుండా చూసుకోవచ్చు అన్నారు. మలబద్ధకం సమస్య ఎక్కువ కాలం కొనసాగినప్పుడు జీర్ణాశయ వ్యాధి నిపుణులను సంప్రదించడం అవసరమన్నారు.
వక్తలను ఐఎంఏ నంద్యాల జ్ఞాపికలతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, వెల్ఫేర్ స్కీమ్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, ఎగ్జిక్యూటివ్ ప్రతినిధి అక్బర్,అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.

## జే సి ప్రభాకర్ రెడ్డి డిపిఓ నాగరాజునాయుడు కు
# బహిరంగ క్షమాపణ చెప్పాలి.

### ఎంవిఆర్పీఎస్ డిమాండ్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 19:**
ఇటీవల అనంతపూర్ జిల్లా పంచాయిరాజ్ అధికారి నాగరాజు ని పరుష,పదజాలంతో దూషించిన తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జే సి ప్రభాకర్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలని ,ప్రభాకర్ రెడ్డి ద్వారా డిపిఓ నాగరాజు నాయుడు కు బహిరంగ క్షమాపణ చెప్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు,హోమ్ మినిస్టర్ కు,అనంతపూర్ జిల్లా కలెక్టర్ కు ఎంవిఆర్పీఎస్ నేతల డిమాండ్
శనివారం సాయంత్రం నంద్యాల స్థానిక వాల్మీకి కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించి అందులో ఎంవిఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,రాష్ట్ర సహాయ కార్యదర్శి జయరామ్ లు మాట్లాడుతూ జే సి ప్రభాకర్ రెడ్డి 2 రోజుల క్రితం డిపిఓ ను మాట్లాడిన తీరు చూస్తుంటే ఆయనకు మతిభ్రమించిందా లేక బీసీ అధికారులంటే చులకన భావమా తెలియటం లేదని అధికారులు తప్పు చేస్తే కలెక్టర్ కు పిర్యాదు చెయ్యాలి కానీ బెదిరించి పరుష పదజాలం తో మాట్లాడటం అతని అహం కారానికి నిదర్శనమని అధికారులు ప్రజలకు సర్వెంట్లు అని,ఇతను చెప్పినట్లు వినకపోతే ఇలా ఒరేయ్,కొడకా ఏందిరా,నీ అంతుచూస్తా అనటమేమిటి ఓబీసీ అధికారి అందునా వాల్మీకి సమాజానికి చెందిన నాగరాజు నాయుడును మాట్లాడదాం రమ్మని ఆఫీస్ కు పిలిచి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే అవి వినలేక బయటికి వస్తే అందరిముందు ఓ జిల్లా అధికారిని అవిదంగా మాట్లాడితే వారు ఎదురు తిరిగి మాట్లాడితే నీ ముఖం ఎక్కడ పెట్టుకుంటావ్ ప్రభాకర్ రెడ్డి,తలభిరుచు తనం తగ్గించుకో లేకపోతే వాల్మీకులు ఎప్పుడు,ఎక్కడ ఏమి చెయ్యాలో అది చేస్తారు ఇప్పటికే రాష్ట్రంలో వాల్మీకులు ఎస్టి పునరుద్ధరణపై ప్రభుత్వం నాన్చుడు దోరనిపై ఆవేశంగా ఉన్నారు ప్రభుత్వం సర్వే చేపించుకుంటే తెలుస్తుంది వాల్మీకుల మనోభావాలు దెబ్బతినేల వ్యవహరించిన ప్రభాకర్ రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు పైన చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంవిఆర్పీఎస్ విద్యార్థి నేత శ్రీనివాసులు,ఎంవిఆర్పీఎస్ పట్టణ నాయకులు హరి,పుల్లయ్య,చందు,పరమేష్,రమణ,పాణ్యం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసులు,బండిఆత్మకూర్ నాయకులు రమణ,మహానంది నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలతో అప్రమత్తతే రక్ష.!

### -విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి..



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 19:**
వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ సమస్యల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం అయన మాట్లాడుతూ.. మహానంది మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మీ దగ్గరలో కాని,మీ ఇంటిలో కాని ఎలాంటి విద్యుత్ పరికరాలను ఆరుబయట కరెంటు స్తంభాలను, తడి చేతితో తాకవద్దని తెలిపారు. విద్యుత్ స్తంభాలు కూలడం, విద్యుత్ తీగలు తెగి పడడం వంటివి జరిగితే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందజేయాలన్నారు.రైతులు వర్షాల వల్ల పంటపొలాల్లో విద్యుత్ మోటార్లు నీటిలో మునిగి ఉంటాయని, స్టార్టర్ బాక్సులు తడిసి ఉంటాయని, రైతులు వాటిని ముట్టుకునే ప్రయత్నం చేయరాదన్నారు. పశువులను మేపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,విద్యుత్ స్తంభాలకు కట్టరాదని, ఇంట్లో బట్టలను అరేసుకోవడానికి విద్యుత్తు తీగలను వాడరాదని తెలిపారు. ఉరుములు, పిడుగులు సంభవించినప్పుడు విద్యుత్ లైన్స్ క్రింద ఉండరాదని,మీ కనుచూపు మేర ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడిన వెంటనే మీ ఏరియా కరెంటు ఆఫీసుకి కాని,మీ యొక్క లైన్ మెన్ కు సమాచారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని తెలిపారు. పశువులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, తీగల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఇంట్లో వైరింగ్ కోసం నాణ్యమైన ఉత్పత్తులను వినియోగించాలన్నారు. విద్యుత్ స్తంభాలు కూలడం, విద్యుత్ తీగలు తెగి పడడం వంటివి జరిగితే వెంటనే విద్యుత్ ఇబ్బందికి సమాచారం అందించాలన్నారు. అతుకులు గల పాత వైర్లకు బదులుగా కొత్త వైర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల బారిన పడకుండా అవగాహనతో జాగ్రత్తలు పాటించాలన్నారు. అప్రమత్తంగా లేకపోతే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని, విద్యుత్తు సమస్యలుంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు.

## జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లో
# స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణ.

**జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్ పరిసరాలను పరిశుభ్రం చేసిన సాయిధ బలగాల అధికారులు, సిబ్బంది.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 19:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతీ మూడవ శనివారం "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్" కార్యక్రమం నిర్వహిస్తుంది.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లలో మరియు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్"కార్యక్రమం నిర్వహించారు.
జిల్లా సాయుధ బలగాల అధికారులు, సిబ్బంది పాల్గొని హెడ్ క్వార్టర్ నందు గల జిల్లా కార్యాలయ పరిసరాలు,మోటర్ వెహికల్ విభాగం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు, ఆయుధ విభాగం, కాన్ఫరెన్స్ హాల్ పరిసరాలు, %DCRB%, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ కార్యాలయం ఇలా అన్ని విభాగాల నందు గల సిబ్బంది ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు.
మన ఇల్లు లాగానే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడం కొరకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని, నేటి నుండి నాతోటి వారికి స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి కృషి చేస్తామని పోలీస్ అధికారులు తెలియజేశారు.











# హుండీ ఆదాయం రూ. 48.61 లక్షలు

### -ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి..





**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 19:**మహానంది పుణ్యక్షేత్రంలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ లెక్కింపు నిర్వహించగా దేవస్థానానికి రూ.48,61,653 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం ప్రధాన ఆలయాల్లో భక్తులు 50 రోజులపాటు సమర్పించిన హుండీ కానుకలను లెక్కించామన్నారు. ఆలయాల ద్వారా రూ.48,04,588 అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.32,782 గోసంరక్షణ ద్వారా రూ.24,283వేలు వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. అలాగే బంగారం 9 గ్రాముల 90 మిల్లీ గ్రాములు, వెండి 470 గ్రాములు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎండోమెంట్ ఆఫీసర్ మోహన్,ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి, ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్,పలు జిల్లాల శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్,తిరుమల బాలాజీ సేవా సమితి,శ్రీరామ సేవ ట్రస్ట్ సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా విస్తృత అవగాహన కార్యక్రమాల నిర్వహణ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ జూలై 19:**




కర్నూలు రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి మంద.జావళి సూచనలతో నంద్యాల పట్టణ కేంద్రంలోని రామ్నాథ్ థియేటర్ , శ్రీనివాస్ సెంటర్ మొదలగు ప్రాంతాలలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా గారి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, పరిమితికి మించి వాహనాలలో ప్రజలను లేదా ఇతర సరుకులను రవాణా చేయరాదని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాలపాలు అవ్వడమే కాకుండా చనిపోయే ప్రమాదం ఉంది. తద్వారా మీరు మీ కుటుంబం నష్టపోవడమే కాకుండా ఇతర కుటుంబాల వారిని కూడా తీరని నష్టం లోటు ఏర్పడే అవకాశం ఉంది. కావున వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాటు పెంచడం మరియు ప్రమాదాలు తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 జులై 2025

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.

**నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి.**





**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 19:** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలో పర్యటించారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు వివిధ రూపాలలో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేక పోతున్నారని తెలిపారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ నెంబర్లు చెప్పాలంటే చెప్పవద్దని తెలిపారు. తక్కువ ధరలకు వస్తువులను ఆన్లైన్లో పెట్టి కొనుగోలు చేయాలని మోసం చేస్తున్నారని వాటిపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కలిగించారు.ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ఉంటే తలకు ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు వలన మరణించే వారిలో ఎక్కువగా తలకు గాయాలై మరణించడం జరుగుతుందని, దానిని నివారించాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.గంజాయి , మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి భారినపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి.

**సిఐ దస్తగిరి బాబు.. - ఎస్సై చిన్న పీరయ్య యాదవ్.**




**ఆంధ్రప్రగతి శిరివెళ్ళ జూలై 19:** హెల్మెట్ ధరించడం రోడ్డు భద్రత నియమాలు పాటించడం వాహనదారులు శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు,ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గోవింద పల్లె గ్రామ పరిధిలో జాతీయ రహదారి పై రోడ్డు నియమాల గురించి. టూ వీలర్ అవగాహన కల్పించారు. వాహనం నడిపే సమయంలో నిర్లక్ష్యం, మద్యం తాగడం అజాగ్రత్త తదితర మానవ తప్పిదాల వల్ల అధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు రహదారి నియమాల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఆన్నారు.ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, పెద్ద వాహనాలు నడిచేటప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరి అని మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు.
రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదనే లక్ష్యంతో అవగాహన కల్పిస్తున్నామని సిఐ దస్తగిరి ఎస్ఐ చిన్న పీరయ్య అన్నారు.

# వైస్సార్సీపీ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గా నియమితులైన భూమా కిషోర్ రెడ్డి.

**వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ**



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జులై 19:** వైస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ మేరకు కు ధన్యవాదాలు తెలియజేసిన వైస్సార్సీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్ రెడ్డి. వైయస్ జగన్ మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి తన శక్తి మేర కృషి చేసి రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపే దిశగా పని చేస్తామని హామీ ఇచ్చిన వైస్సార్సీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్ రెడ్డి.

# ఇంద్రకీలాద్రిపై 25నుంచి శ్రావణ సందడి

**నెలరోజుల పాటు శ్రావణ ఉత్సవాలు-ఆగస్ట్ 8న వరలక్ష్మి వ్రత వేడుకలు**

విజయవాడ,**జూలై 19ఆంధ్ర ప్రగతి**
ఇంద్రకీలాద్రిపై త్వరలో శ్రావణ మాస సందడి మొదలుకానుంది. ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టారు. శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల ఆలయంలో ఈ నెల 25 నుండి శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని నెలరోజుల పాటు– విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఏడాదిలో శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, పవిత్రోత్సవాలకు సంబంధించిన తేదీలను ఆలయ అధికారులు విడుదల చేశారు. 25 నుంచి మొదలుకుని ఆగస్టు 23 వరకూ 'శ్రావణ' ఉత్సవాలు జరగనున్నాయి. శ్రావణమాసం రెండో వారం ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం వేడుకలు జరుగనున్నాయి. ఈ రోజున దుర్గమ్మ వరలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. ఆగస్టు 8వ తేదీ నుంచి శ్రావణ శుద్ధ చతుర్ధశి శుక్రవారం ఆగస్టు 10వ తేదీ వరకు మూడురోజులపాటు– పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులు సమాజం పట్ల నైతిక బాధ్యత వహించాలి.





**ఆంధ్ర ప్రగతి పాణ్యం, జులై, 19:** ఇంజినీరింగ్ విద్యార్థులు సమాజం పట్ల నైతిక బాధ్యత వహించాలని రాష్ట్ర సాంకేతిక సలహాదారుడు ఎన్ కన్నయ్య నాయుడు పేర్కొన్నారు. డ్యాములు, రిజర్వాయర్ల నిర్వహణ, భద్రత సుస్థిరతలో నిర్మాణ ఇంజనీర్ల బాధ్యత అనే అంశంపై ఆర్జీఎం సివిల్ విభాగం ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులలో ప్రధాన ఇంజనీరింగ్ శాఖలు సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాల ప్రాముఖ్యతను తెలిపారు. సమాజం పట్ల ఇంజనీరింగ్ విద్యార్థులు నైతిక సామాజక, బాధ్యత వహించాలన్నారు. ఈ ఫౌండేషన్ బ్రాంచ్ లలో అడ్మిషన్లు తగ్గడం పై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో నైపుణ్యం కలిగిన నిపుణుల కొరత ఏర్పడుతుందని హెచ్చరించారు. దేశం యొక్క ఆవశ్యక వ్యవస్థను నిర్మించడంలో, నిర్వర్తించడంలో వారి భర్తీచేయలేని పాత్రను గుర్తించాలన్నారు. ఇంజనీరింగ్ విభాగాలపై ఆసక్తిని పెంచుకోవాలని విద్యార్థులను కోరారు. తుంగభద్ర డ్యామ్ వద్ద గేటు విఫలంతో ఏడు రోజుల్లో గేటు ఏర్పాటు చేసి సాగునీరు, తాగునీరు వృధాను కాపాడేమన్నారు. ఈ సంఘటనతో తనకు భారతదేశం లో మరోమారు తన నైపుణ్యాన్ని నిరూపించుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ సంఘటనతో తన ఫోటోలు అక్కడి ఇళ్లల్లో, గ్రామాల్లో కటౌట్లుగా ఏర్పాటు చేసుకున్నారంటే అది నాకు భగవంతుడు ఇచ్చిన వరం అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశం సాగునీటి ప్రాజెక్టుల్లో గేట్ ఏర్పాటు చేయడంలో ప్రసిద్ధిగాంచిన కన్నయ్య నాయుడు తుంగభద్ర జలాశయంలో కొట్టుకుపోయిన ట్రస్టు గేటు స్థలంలో కేవలం వారం రోజుల్లో స్టాప్లాగ్ ఏర్పాటు చేసి హీరో ఆఫ్ తుంగభద్ర అన్నపేరు సంపాదించాడన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, సోమశిల, జూరాల, ప్రియదర్శిని గేట్ల నిర్మాణాలు చేపట్టారు అన్నారు. ముఖ్యంగా ప్రకాశం బ్యారేజీ గేటు నీటిమట్టం తగ్గించకుండానే మరమ్మత్తు చేపట్టడం ఆయన ఘనత అన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ శాంతిరాముడు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ అశోక్ కుమార్ డాక్టర్ రామిరెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, సుధీర్ కుమార్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ గురించి రైతులకు అవగాహన సదస్సు.





**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూలై 19:** మండల పరిధిలోని గుండంపాడు గ్రామంలో ఈనెల18వ తేదీన శనివారం ఉద్యాన శాఖ మరియు తుమ్మల ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మెగా డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కొత్తగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ గురించి రైతులకి అవగాహన మరియు ఆయిల్ పామ్ యొక్క సబ్సిడీ వివరాలు రైతులకి పూర్తిగా వివరించారు.అదేవిధంగా ఆయిలపామ్ సాగు గురించి అంతర పంటలు, దిగుబడి, మార్కెట్ గురించి మరియు డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడి ల గురించి జిల్లా ఉద్యాన అధికారి యు. నాగరాజు రైతులకు తేలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు , నంద్యాల ఉద్యాన అధికారి బి. హరేంద్ర వారితోపాటు తుమ్మల ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ కంపెనీ డివిజనల్ మేనేజర్ బి. నాగ మద్దిలేటి –తుమ్మల ఫీల్డ్ ఆఫీసర్ దస్తగిరి,మహేంద్ర డ్రిప్ కంపెనీ ప్రతినిధులు – రేవనూరు రామాంజిరెడ్డి గ్రామ సర్పంచ్, రైతులు మరియు గుండంపాడు గ్రామ ఉద్యాన సహాయకురాలు సుధ పాల్గొన్నారు.

# జె ఎస్ డబ్ల్యూ సిమెంట్ ఫ్యాక్టరీ కాలనీ వాసులకు టీబీ స్క్రీనింగ్ పరీక్షలు.





**ఆంధ్ర ప్రగతి గడివేముల జులై 19 :** 19వ తేదీ శనివారం నాడు గడివేముల మండలం బిలకల గూడూరు గ్రామం దగ్గర ఉన్న జె ఎస్ డబ్ల్యూ సిమెంట్ ఫ్యాక్టరీ వర్కర్స్ కాలనీ వాసులకు జిల్లా టిబి కంట్రోల్ వైద్యాధికారి డా. శారద బాయి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ఫ్యాక్టరీ వర్కర్స్ కు టిబి స్క్రీనింగ్ పరీక్షలు మరియు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. శారద బాయి మేడమ్ మాట్లాడుతూ. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి అన్ని ప్రభుత్వాసు పత్రులలో ఉచితంగా టీబీ మందులు చికిత్స అందిస్తున్నామని తెలిపారు.
చికిత్స చేయించుకోని ప్రతి ముగ్గురిలో ఒకరికి క్షయ వ్యాధి బలి కొంటుందని తెలిపారు. టీబీ ఇంటెన్సిఫైడ్ క్యాంపియన్ లో అధిక రిస్క్ ఉన్న వారిని గుర్తించి అవగాహన కల్పించామని తెలిపారు.
జిల్లా టీబీ కంట్రోల్ వైద్యాధికారి సూచనల మేరకు జె ఎస్ డబ్ల్యూ సిమెంట్ ఫ్యాక్టరీ వర్కర్స్ కాలనీ వాసులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.
2030 సంవత్సరం నాటికి భారతదేశంలో టీబీ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.
ఇది గాలి ద్వారా రోగగ్రస్తులు తుమ్మినప్పుడు దగ్గినప్పుడు వ్యాపిస్తుందని, భారతదేశంలో కాలుష్యము ఎక్కువగా ఉండటం వలన వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉందని ముందస్తుగా వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తే మరణాలను అరికట్టవచ్చని తెలిపారు. టీబీ వ్యాధిని చికిత్సతో నూరు శాతం నివారించవచ్చని తెలిపారు. టీబీ వ్యాధి లక్షణాలను టీబీ వ్యాధి వ్యాప్తిని మరియు నివారణ గురించి ఫ్యాక్టరీ వర్కర్స్ కు తెలియజేశారు.ముందస్తుగా వ్యాధిగ్రస్తులను గుర్తించడం పరీక్షించడం చికిత్స చేయడం వల్ల టీబీ వ్యాధిని నయం చేయవచ్చు అని తెలిపారు. జెఎస్డబ్ల్యు సిమెంట్ ఫ్యాక్టరీ వర్కర్స్ లో టీబీ వ్యాధి లక్షణాలు కనిపిస్తే ఆస్పత్రిలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎస్డబ్ల్యు డాక్టర్. శరత్ శ్రీమతి విజయలక్ష్మి,డా: తేజస్విని , డా.వసంత్ కుమార్, డా .కిరణ్ డిపి పిఎం నాగార్జున,టీబీ సూపర్వైజర్ శివుడు, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా అండగా ఉంటాం..

**రాష్ట్ర మంత్రి టి.జి భరత్ -అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం సెజ్‌ను సందర్శించిన మంత్రి**




**కర్నూలు,జూలై 19 ఆంధ్ర ప్రగతి**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి (లో మంత్రి టీజీ భరత్ పర్యటించారు. ముందుగా , అచ్యుతాపురంలోని ఏపీఐఐసీ జోనల్ కార్యాలయంను సందర్శించి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మరియు ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయ ఇంజనీరింగ్ విభాగపు సిబ్బందితో, అనకాపల్లి జోన్ యందు ప్రస్తుతం జరుగుచున్న ప్రాజెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. నక్కపల్లి క్లస్టర్ యందు బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్ మరియు ఏ. ఎమ్. ఎన్ ఎస్ ప్రాజెక్టుల పురోగతి గురించి సిబ్బంది మరియు కాంట్రాక్టర్ లతో సమీక్షించారు. అచ్యుతాపురం సెజ్ లో గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్ట్ పనుల పురోగతి గురించి సమీక్ష చేశారు. ఏం ఎస్ ఎం ఈ పార్కుల అభివృద్ధి మరియు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన భూ కేటాయింపుల వివరాలు, సదరు ప్రాజెక్ట్ ల అమలు గురించి సమీక్ష చేశారు. అనంతరం అనకాపల్లి ఇండస్ట్రియల్ జోన్ పారిశ్రామికవేత్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి, వారు ప్రభుత్వం నుండి కోరుతున్న ఉపశమనములు, మరియు వారు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు గురించి చర్చించారు. అనంతరం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా అచ్యుతాపురం ఏ.ఈ. టి.ఎల్ కేంద్రాన్ని సందర్శించి, ప్రస్తుత వ్యర్థాల నిర్వహణ సామర్థ్యం మరియు వ్యర్థాల నిర్వహణ కెపాసిటీ పెంపు గురించి ఆరా తీశారు. అనంతరం పలు సంస్థలను సందర్శించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటుందన్నారు. అచ్యుతాపురం సెజ్ లోని పారిశ్రామికవేత్తలు తెలియజేసిన సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ వర్క్స్ చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్‌తో ఏడాదిలోనే తొమ్మిదిన్నర లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.



# ప్రస్తుతం ఫోకస్ మొత్తం సినిమాలపైనే

టాలీవుడ్ లో అతి తక్కువ కాలంలో స్టార్ గా ఎదిగిన హీరోయిన్ శ్రీలీల. అద్భుతమైన నటన, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ తో భారీ ఫాలోయింగ్ ను సొంతం చేసుకుంది. వరుస సినిమాలతో దూసుకుపోతోంది. బాలీవుడ్ లోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రేమ, పెళ్లి అంశాలపై శ్రీలీల ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.ప్రస్తుతం తన వయసు 24 సంవత్సరాలు మాత్రమేనని... 30 ఏళ్లు వచ్చేంత వరకు పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేదని శ్రీలీల తెలిపింది. ప్రస్తుతం తన ఫోకస్ మొత్తం సినిమాలపైనే ఉందని చెప్పింది. ప్రైవేట్ లైఫ్ గురించి ఆలోచించేందుకు తనకు సమయం లేదని తెలిపింది. తాను నిజంగా రిలేషన్ లో ఉంటే... అమ్మ తమతో ఉండగలదా అని ప్రశ్నించింది. అమెరికా వెళ్లినప్పుడు కూడా అమ్మ తనతోనే ఉంటుందని తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో తాను ఎవరితో ప్రేమలో పడగలనని ప్రశ్నించారు. ప్రస్తుతం తనకు పెద్ద సినిమాలు వస్తున్నాయని తెలిపింది. ప్రేక్షకుల అభిమానం పొందడమే తన లక్ష్యమని చెప్పింది.

# రామయాణలో పనిచేయడం గర్వంగా ఉంది

## హన్స్ జిమ్మర్‌తో కలసి సంగీతం అందిస్తున్న రహమాన్




నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ' మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్ట్రన్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు.హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు 'రామాయణ'కు మన లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయనతో పాటు వర్క్ చేస్తున్నారు.

# అందం కోసం శస్త్ర చికిత్సలు

అందం పెంచే శస్త్ర చికిత్సలు చేయించుకునేందుకు నటీమణులు వెనకాడటం లేదు. నాటి మేటి కథానాయిక శ్రీదేవి మొదలు నేటితరం నటీమణుల్లో చాలా మంది తమ అందాన్ని పెంచుకునేందుకు అవసరమైన సర్జరీలు చేయించుకున్నారు. ఇప్పుడు శ్రీదేవి నటవారసురాలు ఖుషీ కపూర్ కూడా దీనిపై నిజాయితీగా మాట్లాడటం ఆకర్షించింది. తాను అందం పెంచుకునేందుకు, మరింత ఉత్తమంగా కనిపించేందుకు శస్త్ర చికిత్సలు చేయించుకున్నానని ఖుషి నిజాయితీగా అంగీకరించింది. నేను ఏం చేసానో దానిని నిజాయితీగా ఒప్పుకుంటాను... బహిరంగంగా మాట్లాడతాను! అని చెప్పింది ఖుషి. ఎవరైనా ఏదైనా చేయాలి అనుకుంటే, అది వారి ఇష్టం. తమకు సూటయ్యేది చేయాలి అని కూడా ఖుషీ పేర్కొంది. అందం అవాస్తవంగా ఉంటే దాని ప్రభావం యువతరంపై పడుతుంది. నేను ఇంత అందంగా ఎందుకు కనిపించడం లేదు! అని కూడా కలత చెందుతారు.. అని ఖుషీ పేర్కొంది. అయినా ప్రజలంతా ప్లాస్టిక్ సర్జనీ అని పిలుస్తారనే భయం.. నేను దేనినీ పట్టించుకోను.. అదేమంత పెద్ద విషయం కాదు అని కూడా ఖుషీ గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. ప్లాస్టిక్ సర్జనీ అనే పదం అవమానం. బయటకు వస్తే ద్వేషిస్తారని భయపడతారు.. కానీ ఇదేమీ తప్పు కాదని నేను భావిస్తాను అని ఖుషీ పేర్కొంది. అయితే సర్జరీలు అన్ని సమయాల్లో అందరికీ వర్కవుట్ కావు. అందం పెంచే మందుల తోను ప్రమాదం ఉందని ఇటీవలే అకస్మాత్తుగా మరణించిన నటి షెఫాలి జరివాలా ఉదంతం వెల్లడించింది.





# తెలుగు ప్రేక్షకులందరికీ నా పాదాభివందనాలు: కిరీటి రెడ్డి

పారిశ్రామికవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయమైన చిత్రం జూనియర్. నిన్న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. శ్రీలీల, జెనిలియా డిసౌజా, రవిచంద్రన్, రావు రమేశ్, ఆచ్యుత్ రావు తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి రాధాకృష్ణారెడ్డి దర్శకత్వం వహించారు. సాయి శివానీ సమర్పణలో వరాహి చలన చిత్ర, సాయి కొర్రపాటి ప్రొడక్షన్ బ్యానర్‌లపై రజనీ కొర్రపాటి నిర్మించారు. తెలుగుతో పాటు కన్నడ భాషలో ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఈ సినిమాకు తెలుగులో మంచి ఆదరణ లభించడంతో తెలుగు ప్రేక్షకులకు కిరీటి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక పోస్టు పెట్టారు. "తెలుగు ప్రేక్షకులందరికీ నా పాదాభివందనాలు. 'జూనియర్'కు వస్తున్న ప్రేమ, ఆదరణను చూస్తుంటే నాకు ఎంతో ఆనందంగా ఉంది. మేము ఎంతో నిజాయితీగా, హృదయపూర్వకంగా ఈ సినిమాను తీశాం. మీకు మంచి సినిమాలు అందించడానికి మేము ఎల్లప్పుడూ శ్రమిస్తూనే ఉంటాం. మీ ప్రేమ, ఆశీర్వాదం ఎప్పటికీ ఇలానే కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను" అంటూ కిరీటి తన పోస్టులో రాసుకొచ్చారు.

# ఓ పోరాట వీరుడి నేపథ్యంతో కథ అల్లాం

## హరిహర వీరమల్లుపై నిర్మత ఎఎం రత్నం



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో చిత్ర బృందం జోరు పెంచింది.జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము. నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్‌తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము. ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పవన్ కళ్యాణ్ గారు జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. అందుకే మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గారి గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ గారి అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.మా అబ్బాయి అని చెప్పడం కాదు కానీ, జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ చూసి ఆశ్చర్యపోయాను. మేమందరం చూడని ఓ కొత్త కోణంలో ఈ కథని చూశాడు. మన చరిత్రను ముడిపెడుతూ ఈ తరానికి చేరువయ్యేలా.. ఇండియన్ జోన్స్ తరహాలో సినిమాని గొప్పగా మలిచాడు. సాంకేతికంగా కూడా ఎంతో ఉన్నతంగా ఆలోచించాడు. జ్యోతికృష్ణ పనితీరు చూసి పవన్ కళ్యాణ్ గారు కూడా ప్రశంసించారు.



# డ్రాగన్ బ్యూటీ.. అగ్గిరాజేసే అందం..!

ఒక్క సినిమా హిట్టు పడితే చాలు సినీ పరిశ్రమలో తమ ఫేట్ మారిపోతుంది. అప్పటిదాకా సినిమాలు చేసినా కూడా ఒక్క హిట్ సినిమా వల్ల డజన్ల కొద్దీ ఛాన్స్ లు వస్తుంటాయి. ప్రస్తుతం ఇలాంటి ఫేజ్ లోనే ఉంది డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఇప్పటికే సినిమాలు చేస్తున్నా కూడా అమ్మడు అంతగా పాపులర్ అవ్వలేదు. తెలుగులో ఆల్రెడీ శ్రీవిష్ణుతో అల్లూరి సినిమా చేసింది కయదు లోహార్. ఆ టైంలో అమ్మడిని అసలు ఎవరు పట్టించుకోలేదు. కానీ ప్రదీప్ రంగనాథ్ డ్రాగన్ సినిమా రిలీజైన దగ్గర నుంచి కయదు కనిపిస్తే చాలు హడావిడి చేస్తున్నారు. కయదుకి వచ్చిన ఈ క్రేజ్ ఆమెకు వరుస అవకాశాలు వచ్చేలా చేస్తున్నాయి. డ్రాగన్ సినిమాలో కయదు గ్లామర్ షో కుర్రాళ్లని ఎట్రాక్ట్ చేసింది. కయదు తెలుగులో కూడా మంచి క్రేజ్ సంపాదించింది. ప్రస్తుతం అమ్మడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తో ఫంకీ సినిమాలో నటిస్తుంది. రవితెజ అనార్కలిలో కూడా ఉందని టాక్. ఐతే ఎలాగు సినిమా ఆఫర్లతో సూపర్ జోష్ లో ఉన్న కయదు అది చాలదు అన్నట్టుగా తన సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా అదరగొట్టేస్తుంది. అమ్మడి ఫోటో షూట్స్ ఇలా షేర్ చేస్తే అలా వైరల్ అవుతున్నాయి. లేటెస్ట్ గా కయదు లోహర్ చంకీల డ్రెస్ లో తళతళ మెరుస్తుంది. ఈ ఫోటో షూట్స్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అగ్గి రాజేస్తున్న అందం.. గుండెల్ని గుచ్చేసే చూపులతో కయదు హృదయాలను మెలిపెట్టేస్తుందని చెప్పొచ్చు. డ్రాగన్ ఒక్క హిట్ తోనే అమ్మడు ఈ రేంజ్ పాపులారిటీ సంపాధించగా ఇక నెక్స్ట్ అమ్మడి ఖాతాలో మరో హిట్ పడితే మాత్రం ఇక తిరుగు లేని క్రేజ్ తెచ్చుకునేలా ఉంది. తెలుగులో మాత్రం కయదుకి మంచి బజ్ ఏర్పడింది.